# మినీకథలు



## అతను

ట్రింగ్....ట్రింగ్

ట్రింగ్....ట్రింగ్

సుజాత ఫోన్ దగ్గరికి వచ్చి రిసీవర్ అందుకుంది.

హలో సుజాతా స్పీకింగ్.

'హలో ఏం చేస్తున్నారు?' ఆంగ్లంలో ప్రశ్నించింది అవతలి కంఠం.

ఆ గొంతు అతనిదేనని గుర్తించింది సుజాత.

మీ గొంతు చాలా తియ్యగా వుంటుంది.

సారీ.... రాంగ్ నంబర్. రిసీవర్ క్రెడిల్ మీద వుంచింది సుజాత. గత నాలుగు రోజులుగా రోజుకు కనీసం ఆరు సార్లయినా ఫోన్ చేస్తూ తనని విసిగిస్తున్నాడు. ఎవరతను? ఎందుకిలా తనని వేధిస్తున్నాడు? సుజాత మనసు పరిపరివిధాల ఆలోచిస్తోంది. ఇక ఉదాసీనం వహిస్తే లాభం లేదు. భర్తకి ఈ విషయాన్ని తెలియజేయాలనుకొంది.

ఆ రోజు భర్తతో ఆ రాంగ్ నంబరు ఫోన్ గురించి వివరంగా చెప్పింది.సుజాత చెప్పినదంతా విన్నాడు ఆమె భర్త భరత్. త్వరలో ఈ సమస్యని పరిష్కరిస్తానని సుజాతకి ధైర్యం చెప్పాడు.

* * *

భరత్ వెస్ట్ జర్మనీ సైమన్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆ రోజు సుజాత ఆనందానికి పట్టి పగ్గాల్లేవు. ఆమె ఆనందానికి కారణం– ఆ ఇంట్లో కొత్తగా అమర్చబడిన ఫోన్. కొత్తగా అమర్చబడిన ఆకొత్తరకం ఫోన్‌ని సుజాత భర్త పనిచేసే కంపెనీవారు కనిపెట్టినందువల్ల ఆమెకు మరింత గర్వకారణంగా వుంది. సుజాత ఆ ఫోన్‌ని చేతితో పదేపదే తడుముతూ మురిసిపోతూండగా–

ట్రింగ్.... ట్రింగ్....

ఉలిక్కిపడింది సుజాత. వెంటనే సర్దుకుని రిసీవర్ అందుకుంది.

'హలో....'

హలో హౌ ఆర్ యు? అతను ప్రశ్నించాడు.

"మీ తియ్యటి గొంతు వినాలని మీకు ఫోన్ చేస్తున్నా." మళ్ళీ అతనే అన్నాడు.

సుజాత కళ్ళు టి.వి. స్క్రీన్‌పై కనిపిస్తున్న ఆ వ్యక్తిని పరిశీలిస్తున్నాయి.

"ఈ రోజు మీరు చాలా ఆనందంగా కనిపిస్తున్నారు. అందుకు కారణం...."

"మీకీ సంగతి తెల్సా?" అతని మాటలకి మధ్య అద్భుతగుల్తూ ప్రశ్నించింది సుజాత.

"ఏ సంగతి?" అతను సందేహం వెలిబుచ్చాడు.

'అదే! మీరు రోజూ ఇలా ఫోన్ చేసి నన్ను విసిగిస్తున్నారు."

"అయాం సారీ. ఆ రోజు ఫోన్‌లో మీ తియ్యటి గొంతు విన్నప్పటినుంచీ మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తోంది. టి. వి. స్క్రీన్‌పై మిమ్మల్ని చూడగానే మీరు ఇండియన్స్ అని గుర్తించాను."

ఉలిక్కిపడింది సుజాత.

అతను చిరునవ్వు నవ్వాడు.

భారతీయులన్నా భారతీయ సంస్కృతి అన్నా అమితంగా ఇష్టపడతాను. నేను వెస్ట్ జర్మనీ సైమన్ కంపెనీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను. మీవారు పని చేసేది కూడా ఆ కంపెనీలోనేగా; మీ కంటే ఒక వారం రోజులు ముందుగా మా ఇంట్లో టి వి.ఫోన్ అమర్చాం. నా పేరు జిమ్మర్. నేను జర్మన్ ని. బై దిబై ఈ వీక్ ఎండింగ్‌న మా యింట్లో పార్టీ వుంది.మీరు తప్పక రావాలి. నేను నా మిసెస్ కలిసి రేపు సాయంత్రం సిక్స్‌థర్టీ (6-30)కి మీ ఇంటికి వస్తాం, ఇన్విటేషన్ ఇవ్వటానికి. భరత్‌గారికి మా కంపెనీలోనే ఇన్విటేషన్ అందించేస్తానులెండి. మిమ్మల్ని (ఇంతవరకూ) విసిగించినందుకు మరో సారి సారీ చెప్పుకుంటున్నాను. మరిక ఫోన్ పెట్టేస్తున్నాను." టి. వి. స్క్రీన్ బ్లాంక్ అయిపోయింది.

*(ఇందలి పాత్రలు కల్పితం)*



## పాపం ఉపాయం

– ధర

"ఏయ్ ఇందూ! అర్జంటుగా ఐదు నిముషాల్లో రెడీకా! ఫస్ట్ షో కెళ్తున్నాం. అంటేకి నే చెప్తాగానీ కుంటిసాకులు మరేం చెప్పకు" పున్నపళంగా పూడివర్ష నేత్రం 'రాణీ'గారి హడావిడి.

"నువ్వేమో గంటన్నర అవస్థలు పడి వచ్చుంటావ్, అద్దం ముందు. నేను ఓ పది నిముషాలు సరిగ డ్రస్ చేసుకుని నీ వెంట వస్తే నీవు డిమ్ ఐపోతావని ఎక్కడలేని జెలసీ!" తనకన్నా అన్నివిధాలా బావుంటా నన్న ధీమా నాచేత అలా అనిపించింది.

తన మనసులోని మాట నాకెలా తెలిసిందా అన్నట్లు ముఖంపెట్టి అంతలోనే సర్దుకొని "రేపు లలితకళా పరిషత్తులో బ్యూటీ కంటెస్ట్ కండక్టు చేస్తున్నారుగాని కొంచెం దీసి పార్టిసిపేట్ చేసేవు. 'అందాల సుందరి'గా ఎన్నికై మహా పోజుపెట్టెయ్యగలవు. ఊఁ ఊఁ తెములవే. అవతల అంటీని కాన్నాకా వద్దొద్దూ. ఈ సుందరికి పర్మిషన్ గ్రాంట్ చేయించుకుందుకు" తుర్రుమంది మమ్మీ దగ్గరకు.

అప్పటికే ప్లానం చేస్తున్నాను కాబట్టి త్వరగా రెడీ అయిపోయి బయటపడ్డాము. రిక్షాఎక్కి సీలంథియేటర్‌కు వెళ్ళుతున్నాము. మేం వెళ్ళేప్పటికి న్యూస్ రెవ్యూ జరుగుతోంది. పెద్దగా రష్‌లేదు.వెళ్ళి ఓ కార్నర్‌లో కూర్చున్నాము. సినిమా బిగినయింది.